1+1=0

శేఖర్ లేచాడా నర్స్?"

డాక్టర్ ప్రకాశం నడక నర్స్ రేఖకి వినపడినట్లే లేదు. అందుచేతనే, అతనువచ్చి తన నావిషయం అడిగేదాకా, ఆమె కతని రాక తెలియనే లేదు ... కిటికీలోంచి బయటికి చూస్తూ, నెమ్మదిగా పడుతోన్న చినుకులూ, నల్లగా కొండలమీద వ్రేలాడుతూన్న బరువైన మేఘాలూ, చుట్టూ బలిసి అలుముకున్న చెట్లూ, ఆమె చాలా బలంగా ఆకర్షించినట్లు చూస్తూ, లీనం అయిపోయింది.

ఒక్కసారి ఈ సాగిపోతోన్న ఆలోచనలనించి తేరుకుని నర్స్ లేచి నిలువబడి, 'గుడ్ మార్నింగ్ డాక్టర్' అన్నది.

'మార్నింగ్ రేఖా... శేఖర్ లేచాడా?'

'లేదు...'

'టెంపరేచర్...'

'సబ్ నార్మల్ లోఉంది - ఇప్పుడు. ఉదయం నించీ కొంచెం రిసీడ్ అయి తిరిగి రైజవుతోంది ..'

'చార్ట్ -'

రేఖ త్వరగా గదిలోనించి బయటికి నడిచింది - రెండో గదిలో శేఖర్ ఉన్నాడు. ఒక్కసారి అతనిముఖంలోకిచూసి, చార్ట్ తీసుకుని, డాక్టర్ గదిలోకి వెళ్ళింది.

డాక్టర్ ఏవో ఆలోచిస్తూ, కిటికీలోనించే బయటికి చూస్తున్నాడు. రెయిన్ కోట్ నించి పడుతోన్న నీటిధారలు చుక్క చుక్కా కలిసి చిన్న ప్రవాహంగా అయి డాక్టర్ జోళ్లకిందకి పోతున్నై ... బహుశా డాక్టర్ని ఆ దృశ్యం - కిటికీలోనించి - ఆకర్షించి ఉంటుంది... తన్మయుడైనట్లు చూస్తున్నాడు.

ఒకటి - రెండు... నాలుగు నిముషాలు.

వర్షం క్రమంగా జోరవుతూంది. కొద్ది చినుకులు కిటికీలోంచి పడగానే డాక్టర్ కి తెలివి వచ్చినట్లు ఉంది ... త్వరగా కిటికీ నించి దూరంగావస్తూ 'అప్పన్నా! వచ్చి తలుపువెయ్యి!" అని కేక వేశాడు.

ఆ చిన్న హాస్పిటల్ లో ఒకమూలకూర్చుని ముసిలి అప్పన్న కునికిపాట్లు పడుతున్నాడు .. నర్స్ కి తెలుసు. ఆమె చేతిలోని చార్టు టేబిల్ మీదఉంచి కిటికీదగ్గరికి వెళ్ళి తలుపులు మూసింది.

'వాడు - వట్టి బద్ధకస్తుడై పోతున్నాడు ...' గొణిగాడు డాక్టర్.

'ముసిలాడు...'

నాలిక కరచుకొంది రేఖ ... ప్రకాశం షాక్ తిన్నట్లు వెనుదిరిగాడు. ఒక్కసారి నల్లటి ఆమె కళ్ళూ, దాహంతో ఉన్న అతనికళ్ళూ కలుసుకున్నాయ్. చాలా సిగ్గుపడుతోన్న రేఖ తన అందాలని దాచుకుంటూన్నకొద్దీ అవి మరీ ప్రస్ఫుటాలు కాసాగాయ్... బరువుగా తలవంచుకున్నది రేఖ.

బలమైన డాక్టర్ కండరాలు చాలా నీరసపడ్డాయ్ - ఆ మైకంతో... కుర్చీలో కూర్చుంటూ, 'కూర్చోండి' అన్నాడు.

'చార్ట్...'

'ఆఁ...ఇలా ఇవ్వండి...'

శ్రీ ఇచ్ఛాపురపు
జగన్నాధరావు

పేరుకిమాత్రం ఆ చార్టుని పరీక్ష చేస్తూ, "రెగ్యులర్ 'యు'" అన్నాడు ప్రకాశం.

'అవును. చాలా అన్ స్టెడీ' అన్నది రేఖ.

"ఆముంగు, తెలికొచ్చినప్పుడు ఇవ్వండి- ఈవెనింగ్ మారుస్తాను"

రేఖ మాటలాడలేదు. అలాగే కూర్చున్నది. కొద్దినిమిషాలు పైన వర్షపుచప్పుడు తప్పిస్తే మరేమీ లేకుండానే గడిచిపోయాయ్.

"మీ... రెలెటివ్ ఉన్నారా?"

సాధ్యమైనంత సామాన్యంగా ధ్వనించేలా అడిగాడు ప్రకాశం ... ఆ ప్రశాంత వాతావరణంలో, కొండలమధ్య, మూడువేల అడుగులఎత్తున,ఉన్న ఆ హాస్పిటలు... ఏజన్సీ హాస్పిటలు. ఊరు ఉన్నకొంచెమూ అరమైలు దూరంగా ఉన్నది. అందులో ఉన్న నాలుగు ప్రాణాలలోనూ ఒకటి తెలివితప్పిఉన్నది; ఒకటి నిద్రపోతున్నది. రెండుజీవాలు - నిండు యౌవనంతో మిసమిసలాడుతూ, తమ ఉద్యోగధర్మాలని నిర్వర్తించుకోడానికి ప్రయత్నిస్తూ, చేసేపని ఏమీ లేక, మాట్లాడుకోసాగాయ్.

'ఉన్నారండీ -'

'మీ...?'

'ఫ్రెండ్సేలెండి... రెలెటివ్ కాదు'

మళ్లా కొద్ది నిమిషాల నిశ్శబ్దం - బరువుగా.

'అతను...ఎలా ఉన్నాడంటారా?'

'ఎవరు?' పరధ్యాన్నంగా అన్నది రేఖ.

'శేఖర్...'

అనుమానం తొణుకుతోన్న కళ్ళతో చూస్తూ, 'నాకేం తెలుసు డాక్టర్? - మీకు తెలియాలి' అన్నది రేఖ.

'మీకు – చాలా దగ్గర స్నేహితుడేమో వనుకు నెంత అభిమానంగా సేవ చేస్తున్నారు ......'

రేఖ ఒక్కసారి తన రెండుకళ్లనీ డాక్టర్ వైపు తిప్పి, 'మీరనేది –' అన్నది వేడిగా.

'నోనో... అదికాదు – అందుకని మీతో నిజం చెప్పడానికి కొంచెం సంశయంగానే ఉంది' అన్నాడు ప్రకాశం.

నర్సు తన ముఖలక్షణాలని ప్రశాంతం చేసుకోడానికి ప్రయత్నిస్తూ 'మీ యిష్టం' అన్నది.

'అతను – చాలా క్రిటికల్ గా ఉన్నాడు' అన్నాడు డాక్టర్.

ఆక్షణంలో అతను రేఖ ముఖలక్షణాలని కనిపెట్టలేదు... ప్రక్కకి తిరిగి ఉన్నాడు.

'బహుశా, రేపు ఉదయానికి...'

'అంత ప్రమాదమా డాక్టర్?'

'అనుకుంటాను ... పల్స్ వీకెన్ అవుతోంది. పీక్స్ క్రమంగా నార్మల్ కి దూరం అవుతున్నాయ్...' చార్ట్ లోని కర్వ్ పీక్స్ నించి ఏక్సిస్ కి చేత్తో గీతలు గీస్తూ అన్నాడు డాక్టర్.

రేఖ ఏమీ మాట్లాడలేదు. ప్రకాశం కూడా ఏమీ మాట్లాడలేదు. వర్షం తగ్గాక ఇద్దరూ ఇళ్ళకి వెళ్ళిపోయారు.

* * *

"వాడు వట్టి బద్ధకస్తుడై పోతున్నాడు" గొణిగాడు డాక్టర్

★ 1 + 1 = 0 ★

డాక్టర్ ప్రకాశ్ అక్కడ రెండేళ్ళనించి పనిచేస్తున్నాడు...ఏజన్సీ హాస్పిటల్‌లో. పూర్వం అతను మామూలు డాక్టర్లలాగే ఒక పట్టణంలో ప్రాక్టీసుచేస్తూ ఉండేవాడు. చాలావరకూ అతని ప్రాక్టీసూ బాగానే ఉండేది.

తరువాత అతను వివాహం చేసుకున్నాడు. లత అతని జీవితంలో అడుగు పెట్టడంతో అతని కష్టాలు ప్రారంభం అయాయి.

ఆమెకి సుఖం కావాలి; తన విధినిర్వహణ ఎట్లాపోయినా. విషయవాంఛలు విపరీతంగా ఉన్నవాళ్ళని వివాహంలో స్వీకరించాల్సింది డాక్టర్లుకాదు...ఆ పాఠం ప్రకాశం కొంచెం ఆలశ్యంగా నేర్చుకున్నాడు.

లత తన కాలమంతా థియేటర్లలోనూ ప్రయాణాలలోనూ గడిపేది. ప్రకాశం మొదట బాధపడ్డాడు - తరవాత పరిస్థితులకి అలవాటు పడగలిగాడు. లోకం నవ్వసాగింది. 'పోనీ' అనుకున్నాడు. తాను ఆమె విషయంలో ఏ విధినీ నిర్వహించలేకపోతున్నానని అతనికి తెలుసును. ఆ జ్ఞానమే అతన్ని పట్టిఉంచి, లతకి పూర్తి స్వాతంత్ర్యం ఇచ్చింది.

ఒక్క సంవత్సరంలో ప్రకాశం పూర్తిగా మారిపోయాడు - లోకం నవ్వులని వింటూ బాధపడకుండా ఉండడం నేర్చుకున్నాడు. లతని ఒక స్నేహితురాలిగా మాత్రం చూడడం నేర్చుకున్నాడు - ఇంకా, జీవితాన్ని హాయిగా గడపడానికి కావాల్సిన పాఠాలని నేర్చుకున్నాడు.

అలాగే గడిచే ఒకరోజున, తాను ఇంటికొచ్చేడు. ఎందుకో అనుకున్నాడు - ఇంటిలో అందరూ గుమిగూడారు. వందలు ...లత చచ్చిపోయింది. హార్ట్ ఫైల్యూర్ అనుకున్నాడు తాను...కాని పోస్ట్‌మార్టమ్ 'ఆత్మహత్య' అన్నది.

తల గిర్రున తిరిగింది...లత ఎందుకు ఆత్మహత్య చేసుకోవాలి?

కనుమాపు మేరలో ఏ కారణమూ కనిపించలేదు. బహుశా, ఆమె తన ప్రవర్తనకి పశ్చాత్తాపపడి ఉంటుందా?...అయినా, ఆ పశ్చాత్తాపం నిరూపించే పద్ధతి ఇదా?

అతని కేమీ బోధపడలేదు. కొద్దిరోజులు పోయాక ఆమె డైరీ అతని కళ్ళపడ్డది. తీసి చూశాడు. కొన్ని ఎంట్రీలు...

మార్చి 6: తిరిగి, ఆ థియేటర్‌లో ఆ యువకుడు - అవును. శేఖరమే. రెండు గంటలసేపూ నావంక చూస్తూనే ఉన్నాడు ...ఏంచేసేదీ? వచ్చేద్దా మనుకున్నాను. కాని, వినకాల వస్తాడని భయంవేసింది.

ఏప్రిల్ 1: అతనితో మాటలాడాలని అనుకోలేదు - కాని, బీచ్‌లో కనిపించి పలకరించాడు. పాతరోజులన్నిటినీ జ్ఞప్తికి తెచ్చాడు. అతని వైఖరిచూస్తే భయం వేసింది. ఉత్తరాల ప్రసక్తి తెచ్చాడు... ఇచ్చిమని అడిగాను. నవ్వి ఊరుకున్నాడు ...భగవాన్...ఏమి టతని ఉద్దేశం?

ఏప్రిల్ 15: ఎవరో ఒకర్ని మోసమైనా చెయ్యాలి; నన్ను నేనైనా మోసంచేసుకోవాలి. నన్ను నమ్మకున్న ఆయనని మోసం చెయ్యలేను - నా ప్రాణం చేతిలో ఉన్న శేఖర్‌నీ మోసం చెయ్యలేను - మూడోమార్గమే ఉత్తమంలా ఉంది.

ఏప్రిల్ 18: ఈ సాయంత్రం ఆటకట్టేటట్లు కనిపిస్తుంది. జీవించినది చాలు. అతను నన్ను పూర్తిగా చంపాడు.

ఆరోజునే లత విషం మింగింది.

శేఖర్!...శేఖర్ - ఎవరది?

ఆమె కాగితాలన్నీ వెదికాడు ప్రకాశం. ఏమీ ఆచోకీ దొరకలా. ఆమె చిన్ననాటి స్నేహితుడల్లే ఉన్నాడు. అంతకన్న అప్పటికేమీ ఆచోకీ దొరకలేదు - ఒక్క విషయం మాత్రం ప్రకాశం పూర్తి అవగతం చేసుకున్నాడు...లతని చంపిన దుర్మార్గుడు - అతనని.

తరవాత అక్కడ లేకపోయాడు ప్రకాశం. ఒకసారి ఈ ఉద్యోగానికి అప్లికేషన్లు అడిగారు. తాను అప్లైచేశాడు. ఈ రెండేళ్ళనించీ ఇక్కడే ఉండిపోయాడు. కొండలమధ్య, అడవులమధ్య, ప్రశాంతమైన జీవితం. తనని చూసి నవ్వుతోన్న ఆ లోకానికి ఎన్నో వందల మైళ్ళ దూరంగా, నాగరికతకి ఎన్నో వందలమైళ్ళ దూరంగా, చీకులేని బ్రతుకు.

అలా బ్రతుకుతోన్న తన జీవితంలోకి మళ్ళా ఈ శేఖర్ వొచ్చాడు. అతను ఆ వూళ్ళో కొద్దిరోజులు ప్రశాంతంగా గడపడానికొచ్చాడు. మనశ్శాంతికోసం వచ్చానన్నాడు. త్వరలో ప్రకాశం, శేఖర్ స్నేహితులయారు. త్వరలో అతనెవరో తెల్సింది డాక్టర్‌కి.

చిత్రమైన సంఘటన - అనుకున్నాడు ప్రకాశం.

వాన తగ్గింది. చిన్న చినుకులు మాత్రం పడుతున్నాయ్. తడిగాలి బలంగా వీస్తున్నది.

ప్రకాశం బుర్రలో వెయ్యి ఆలోచనలు బలంగా పనిచేస్తున్నవి. తనని సర్వనాశనం చేసిన శేఖర్......

"అంత ప్రమాదమా డాక్టర్?"

శేఖ! నవ్వుకున్నాడు....ఆమె అతని కోసం ఎంత తహతహలాడుతూందో తనకి తెలీదనుకున్నది!...నర్స్! ఆ సౌందర్యం అంతా శేఖర్ కోసం!...తనని నాశనంచేసిన శేఖర్ కోసం!

'లతా! ఎందుకంత తొందరపడ్డావు!' అనుకున్నాడు ప్రకాశం, పశ్చాత్తాపంతో ...'నేను నిన్ను క్షమించిఉందును. రాక్షసత్వం నిన్ను చంపకుండా అడ్డుకుని ఉందును. ఈరోజు నీచేత్తో ఈ ధూర్తుణ్ని ..." అనుకున్నాడు...

"భోజనం బాబూ!"

కుక్ వెళ్ళిపోతాడు. "కానీ" అంటూ కిచెన్‌వైపు నడిచాడు ప్రకాశం. "అయినా ఏం? నర్సే చేస్తుంది ఆ పని...ఏ బంగారు చేతులైతేనేం? ప్రాణం తీయడానికి! లతకే బదులు రేఖ..." అనుకున్నాడు.

* * *

రేఖ రెయిన్‌కోట్ తీసి పిడిసి లోపలికొస్తూ, 'హలో రామూ! ఏంచేస్తున్నావ్?' అన్నది గట్టిగా.

'ఏముంది! మరో నవల చదువుకుంటున్నాను...నువ్వుమాత్రం నీపని యథావిధిగా సాగిస్తున్నావు. నేను బోర్ అయి చస్తున్నాను." అన్నాడు రామారావు గుక్క తిప్పుకుండా.

రేఖ లేతగా నవ్వి, 'డ్యూటీ...' అంది.

'అందులో, పేషెంట్ కూడా ఫ్రెండ్...'

తృళ్ళిపడ్డది రేఖ...'ఈ సంగతి ఎవరు చెప్పారూ?' అన్నది.

'తెలిసిందిలే...'

రామూ నవ్వి ఊరుకున్నాడు. 'వంట అయిందా అమ్మా?' అంటూ రేఖ లోపలికి వెళ్ళిపోయింది తన భావోద్రేకాన్ని కప్పిపుచ్చుకునేందుకు.

భోజనాలవగానే రాము నిద్రపోయాడు. రేఖ ఆలోచనలో పడింది. ఈ సంగతి రాముకికూడా తెల్సిపోయింది!

ఒక గంటలో యౌవ్వనము

కామస్తంభన

ధాతుపుష్టి, సంసారసుఖము నిచ్చుటలో సాటిలేనిది విరాశచెందిన వృద్ధులయందు శక్తి ఉత్సాహము నిచ్చును. రు. 2-8-0.

మదనమంజరి ఫార్మసీ

184, చైనాబజారు రోడ్డు, మద్రాసు.
బెజవాడ-శ్రీనివాస మెడికల్‌స్టోర్సు-పార్కురోడ్డు
రాజమండ్రి-ఈశ్వరదాస్ & కో. మెయిన్‌రోడు
వెల్లూరు:- ఆర్యన్ ఫార్మసీ-ట్రంకురోడు
ఇతర కేంద్రాల్లో ఏజెంట్లు కావాలి.

'నా జీవితంలో ఎందుకడుగుపెట్టావు శేఖర్!' అనుకుంది విచారంగా రేఖ... అనవసరంగా తాను అతనికి దొరికిపోయింది. తన జీవితాన్ని అతనికి వశంచేసింది.

"చాలా క్రిటికల్ గా... '...' బహుశా రేపు ఉదయానికి..."

గుండె తొందరగా కొట్టుకుంది... డాక్టర్ ఎందుకలా అన్నాడు? శేఖర్ కి తగిలినదెబ్బ పెద్దదికాదు. కొంత రక్తం పోయింది. అంతే! తెలివిలేకపోయినా, అతని స్థితిలో క్రిటికల్ ఏముంది?

'ఉంటే బాగుండును' అనుకుంది రేఖ ...తాను రాముకోసం ఇన్నాళ్లు వేచి ఉన్నది. అతనూ తానంటే చాలా అభిమానంగా ఉన్నాడు. త్వరలో తాను పెళ్ళి చేసుకుని ఈ ఉద్యోగం వదిలేసి హాయిగా బ్రతుకవచ్చును. అందరూ అంగీకరించిన ఈ పెళ్ళి శేఖర్ మూలంగా తప్పిపోతుంది- అతను బ్రతికిఉంటే—

'నిన్ను నాదాన్ని చేసుకుని తీరతాను రేఖ!'

పిచ్చిగా అనేవాడు శేఖర్ ...తాను ఊరుకునేది. అవి, రాము మనస్సు తెలియని రోజులు. ఆశమాత్రం ఉండి, నిశ్చయంలేని రోజులు. ఆ మైకంలో పడి తనని తాను కూలద్రోసుకున్నదా?

'ఏముంది నర్స్! డాక్టర్లు పొరపాటు చెయ్యాలంటే ఎంత సులువు! చూడండి ఆ ఎర్రసీసాలో - ప్యూర్ పాయిజన్. కొంచెం వీక్ స్టేట్ లో ఒక్రాయిన్ కలిపితే, సెటిల్డ్!'

ఎప్పుడో చెప్పాడు డాక్టర్. ఒక్కసారి జ్ఞప్తికి వచ్చింది. ఓనాడు ఆ సీసాతీసి చూసింది...' పర్మాంగనేట్ లా ఉంది డాక్టర్!'

'అలానే ఉంటుంది'

రేఖ ముఖంలోకి ఒక్కసారి దౌష్ట్యం, పట్టుదలా వొచ్చాయి. "సారి శేఖర్-నువ్వు మళ్ళా లేవవు. మన ప్రణయం నీతో చచ్చిపోతుంది" అనుకున్నది. ఏంచెయ్యాలో తనకి బాగా తెలుసు.

* * *

నాలుగు గంటలకే చీకటిపడింది-మబ్బులు బాగా కమ్ముకొనడాన్న.

శేఖర్ నెమ్మదిగా మంచంమీద ఒత్తిగిల్లి, "రేఖా!" అని పిలిచాడు.

డాక్టర్ రూమ్ లో ఉన్న రేఖ ఒక్కసారిగా లేచి, డాక్టర్ వేపు చూసి ఆగిపోయింది. 'పదండి' అన్నాడు డాక్టర్.

"హాల్లో! ఎలా ఉంది?" అన్నాడు ప్రకాశం.

"నీరసం - అంతే...చాలా సేపు నిద్రపోయాను గా!" అన్నాడు నీరసంగా శేఖరం.

'కాఫీ...'

'తెస్తాను'

రేఖ వెళ్ళి అప్పన్నని ఇంటికి పంపింది.

'చాలాగట్టిగా తగిలింది దెబ్బ - సైకిల్ రాతిమీదకి పడిపోయింది. మరేం ప్రమాదం లేదుకదూ?' అన్నాడు శేఖర్.

'అంటే మీ రెలా అడుగుతారు?'

శేఖర్ చిన్నగా నవ్వాడు. 'ఊఁ... మీరు చాలా శ్రమ తీసుకున్నారు. ముఖ్యంగా నర్స్ - మహాఁ చల్లని చేతులు!'

ప్రకాశం ముఖం నల్లబడింది. రేఖగుండె జల్లుమన్నది.

కాఫీ ఇస్తూ, 'సాయంత్రానికో డోస్ ఇస్తాను. ఉదయానికి బెస్టుగా ఉంటారు. రెండుమోతాదులు రాత్రి తీసుకోండి' అని, ప్రిస్క్రిప్షన్ రాసి ఇచ్చాడు రేఖకి ... అక్కడ కంపౌండింగ్ ఆమె తరుచుగా చేస్తూంటుంది.

'మందు కలిపి తీసుకురండి'

నర్స్ వెళ్లి అలా చేసింది. ప్రక్క టేబిల్ మీద సీసా ఉంచుతూ, 'ఇంకో పావుగంటలో ఒకటో డోస్. పదిగంటలకిరెండు. తెల్లవారుఝామున మూడోది' అన్నాడు ప్రకాశం.

కొద్దిసేపయ్యాక ప్రకాశం చెప్పినట్లు రేఖ మందు గ్లాసులో పోసి ఒక డోస్ ఇచ్చింది. ఆమె చేతులు వణుకుతున్నా, నాన్నక్కైనంత దృఢంగానే ఇచ్చింది. శ్రీగంటు ప్రకాశం అదంతా కనిపెడుతున్నాడు.

'పోస్తాను - రాత్రియిచ్చి పోకండి' ప్రకాశం తొందరగా ఇంటివైపు నడిచాడు. కొద్దినిమిషాలయాక, రేఖా ఇంటికి వెళ్లింది.

* * *

పదకొండు కొట్టింది గడియారం.

నిద్రిస్తోన్న ప్రకాశం హఠాత్తుగా లేచాడు...చుట్టూ చీకటిగా ఉంది.

టార్చిలైటుతీసి వెలిగించాడు ... కల! తను తనగదిలోనే ఉన్నాడు! ... కాదు; ఏమీకాదు.

ఒళ్ళంతా చెమట పోసింది. వణుకుతున్నాడు.

"హత్య!"

ఔను. తాను హత్య చేశాడు. శేఖర్ని హత్యచేశాడు ... తాను తన ప్రిస్క్రిప్షన్ ప్రకారం మందు కలిపింది. పాయిజన్...

(53-వ పేజీ చూడెండి)

ఒక రాత్రిలోనే

బ్రూక్ లాక్స్

విమ్ము చక్కపరుస్తుంది.

కుటుంబానికంతకి బ్రూక్ లాక్స్ ప్రియమై సుఖ విరేచనకారి అనుటలో ఆశ్చర్యములేదు; దీనికి రుచ్యమైన చాకొలెట్ రుచిగలది. రాత్రి పండు కొనునప్పుడు ఒక చిన్న ముక్క యిస్తే చాలు. సుఖంగా, తప్పక కేలిక నిస్తుంది. నకిలీ తీసికోకుండా, యెర్ర కార్టన్ లో గల బ్రూక్ లాక్స్ నే కోరండి.

విరేచన బద్ధకాన్ని సరిచేయటానికి, సులభమైన మార్గము

వెస్ట్ మినిస్టర్ లేబరేటరీస్ లిమిటెడ్, లండన్ వారి తయారీ.
ఏజెంట్లు
ఓరియంటల్ మర్కంటైల్ ఏజెన్సీ,
99 - ఎ - ఆర్మీనియన్ వీధి, మద్రాసు.
O. M. A. 12.

★ 1 + 1 = 0 ★

(9 వ పేజీ తరువాయి)

విషం ఇచ్చి చంపాడు పేషంట్‌ని ... మిత్రుణ్ణి!

'మిత్రుడు! - పట్లి కొరికాడు. వాడు... తన జీవితాన్ని అడవుల పాలు చేశాడు. తన లతని చంపాడు! ... తాను పగ తీర్చుకున్నాడు - అంతే.

ఇదా పగతీర్చుకోడం? తన చేతిలో తన ప్రాణాన్నుంచినవాడిని, విషం ఇచ్చి చంపడం - ఎవరు సంతోషించే పగ?

తన చేతులు...

ఆ చేతులతోనే మధ్యాహ్నం ఎర్రసీసా, నీలిసీసాలలోని పౌడర్లు తారుమారు చేశాడు - ఆ చేతులతోనే ప్రిస్క్రిప్షన్ రాశాడు. ఆ చేతులతోనే శేఖర్‌ని చంపాడు!

ఎంతఘోరం చేశాడు! ... జుత్తు పీక్కున్నాడు. కళ్లు కనిపించకుండా చేసుకుని హత్య చేశాడు! ... కాని, అంతా జరిగి పోయింది! ఈ సరికి శేఖర్ గ్రుడ్లు తేలవేసి ఉంటాడు...

తాను హంతకుడు -

ఆరాత్రి నిద్ర పోలేకపోయాడు ప్రకాశం. అడుగడుగునా భూతాలూ ప్రేతాలూ కలలోకి వస్తున్నై ... నిముష నిముషానికీ జెయిల్లో తన చుట్టూ తయారౌతున్నాయ్... తాను హంతకుడు......

* * *

తెల్లవారింది. సూర్యుడుదయించాడు - నిన్నట్లా తలదాచుకోకుండా.

ప్రకాశం కిటికీలోనించి చూశాడు... తెల్లవారింది ... అప్పన్న రాలేదేం? - బహుశా వాడికింకా తెలివి వొచ్చి ఉండదు.

తొందరగా బట్టలు వేసుకుని హాస్పిటల్‌కి నడిచాడు ప్రకాశం ... తొందరగా వెళ్ళి సీసాలలోని పౌడర్లు యథాస్థానాలలో పెట్టకపోతే ప్రమాదం.

గేటుతీసుకుని, చప్పుడు కాకుండా డిస్పెన్సరీలోకి వచ్చి, త్వరగా తన పని ముగించుకుని, తనగదిలోకి వచ్చి కూర్చున్నాడు. కలలో బ్రతుకుతోన్నట్లుందతని పరిస్థితి.

"డాక్టర్!"

నీరసంగాలా వినిపించింది ... అవును. శేఖర్ గొంతుకే. అరే! శేఖర్ ఇంకా...

"గుడ్‌మార్నింగ్ డాక్టర్!"

"మార్నింగ్ ... శేఖర్!"

"అరే! అలా చూస్తారేం! ... నాకు చాలా కులాసాగా ఉంది. డాక్టర్! ... ఈ పూట — అరే. శేఖా! అలా తెల్ల బోతావేం?"

శేఖ నీరసంగా కుర్చీలో కూర్చున్నది. డాక్టర్ ఆమెకళ్లల్లోకి చూశాడు. ముఖం అంతా అలా పాలిపోయిందేం? ... తన రహస్యం...

"చాలా బాగా ట్రీట్ చేశారు డాక్టర్! ...థాంక్స్ నర్స్... నేను వెళ్లి ప్రయాణానికి సిద్ధపడతాను. అవును. ఈరోజే వెళ్లి పోవాలి. నాకోసం అందరూ ఎదురుచూస్తూంటారు...ఒక్కమాట మీతో చెప్పాలి నర్స్... సెలవు డాక్టర్! మీ ఉపకారం మరువను..."

శేఖర్ నెమ్మదిగా బయటికినడిచాడు... నర్స్ అతని వెనకాలే వెళ్లింది..."క్షమించు నర్స్!...నీత్యాగం ఇలాగే ప్రాణాలని కాపాడుతూ ఉండాలి. వంటఇల్లూ, పడక గదీ నీవికావు...నా ఉద్దేశాలు మార్చుకుంటున్నాను... సెలవు సిస్టర్!" బాధగా, ఆమెకళ్లలోకి చూస్తూ అన్నాడు. ఆమె తెల్లబోయింది.

అతను త్వరగానడిచి, సాగిపోయాడు. శేఖ ముఖంతిరిగినట్లు ఫీలై, చెట్టుకి జేరపడింది...తాను చేసిన 'త్యాగం'!...సిస్టర్!

"అలా ఉన్నారేం? ... ప్రకాశం... సాను నయంగా అన్నాడు.

"కొంచెం-చికాకుగా ఉందిలెండి ... అంతే..."

"అవసరమైతే..."

"ఆ...ఇంటికి వెళ్తాను..."

"శేఖర్ ... రికవరీ చాలా చిత్రంగా ఉందికదూ?"

"చాలా చిత్రంగానే ఉంది...మీరు..."

"ఆఁ...అలానే అనుకున్నాను. కాని, మనం (*Explain*) చెయ్యలేని విచిత్రాలు జరుగుతూనే ఉంటై!"

"నిజం డాక్టర్! విచిత్రాలు జరుగుతూనే ఉంటై!"

ఆమె వెళ్లిపోయింది-ప్యూర్ పాయిజన్ ఎలా ఫెయిలైందని ఆలోచిస్తూ; డాక్టర్ కుర్చీలో కూలబడ్డాడు- ప్యూర్ పాయిజన్ ఎలా ఫెయిలైందని ఆశ్చర్యపడుతూ.

★

★ కాలక్షేపం ★

(5 వ పేజీ తరువాయి)

యజ్ఞం ముగిసిన తర్వాత వెంట వెంటనే వానలు కురిశాయి. ఆయన వంటకూడా వండింది. చక్కని డాబాయిల్లు కట్టుకొని, దానిమీద మూడు గదుల మేడకట్టి ఆయనా, ఆయనభార్యాహాయిగా ఊగుటుయ్యాలలో ఊగుతున్నారు. యజ్ఞంచేసిన రామజోగి సోమయాజికి అంతకంటె ఏం కావాలి దేవేంద్రభోగం? ఇదివరకు పావలాకు, అర్ధరూపాయకూ, నిజదారసుతోదరపోషణార్థమై యాచించవలసివచ్చింది. కాని ఆయన ఆకలితో రవ లేనంతే, ఆకు అలము తిని అరణ్యంలో హాయిగా తపస్సు చేసికొనలేకపోయినాడా! "నిజాంగన దుర్దశ చూడలేని...దేహీయం చదుగ నేర్చునె కాలిన పొట్ట కెవ్వడున్?"

ఈయజ్ఞం (ఇష్టి) చేసినతర్వాత ఆయన ముష్టికి చేయి చాచవలసిన అగత్యం పోయింది. అంతేకాదు. ఆయనను అందరూ గౌరవిస్తూవున్నారు. అందరూ పూజిస్తున్నారు. ఒక్క చిన్న విషయం చూడవచ్చు. ఆయనకు పొడుం పీల్చే అలవాటు ఎక్కువ. కాని, కానీ ఖర్చుచేసి నస్యం ఎన్నడూ కొని ఎరుగడు. ఎప్పుడూ నస్యానికి చెయ్యిచాచి నలుగురిలోనూ ఆయన అతిచుల్కన అవుతూ ఉండేవాడు. ఆయనని "ముష్టి ముక్కు, ముష్టి ముక్కు" అనే వారు. కాని, కాలం మారింది. ఇప్పుడు ఈ యిష్టి చేసినతర్వాత ఆయనకు కమ్మని పొడుం నింపిన పొడుంబుర్ర సిద్ధంగా ఉంచే శిష్యులు ఊరినిండా తయారైనారు. ఆయన చేసింది గొప్ప ఇష్టి, ఆయన ముక్కు కూడా ఇష్టిముక్కు అన్నారు. అది ముష్టి ముక్కు అనే అగౌరవం పోయింది. పొడుం పీల్చకపోతే ముక్కు ఎండిపోయినట్లుగా ఉంటుంది. కాని దేహీ అనివస్యం వినరమానవుణ్ణే ఆయన యాచించడంలేదు.

"దేహీయం చదుగ నేర్చునె
ఎండిన ముక్కు కెవ్వడున్?"

అనేది రామజోగిసోమయాజిగారి భీష్మ ప్రతిజ్ఞ.

దాసు వామనరావు.

15 జూయల్సు రిస్టువాచి రు. 5/-



ఇది 15 జూయల్సు రిస్టువాచి. అందానికి, గట్టికి 15 సం॥ లు గ్యారంటీ. దీనితో ఒక ఫౌంటెన్ కలం యివ్వబడును. ఖరీదు రు. 5/-లు, వెంటనే ఆర్డరు యివ్వండి.

National Swiss Watch Supplier,
Putlighar (A. P. M.), Amritsar.